నేటి దినపత్రిక

18వ వసంతంలోకి..

సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శుక్రవారం 29 నవంబరు 2024 పేజీలు 8


# పర్యాటక పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో ఓడ, నీటి ప్రయాణ పర్యాటక పెంపుదలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఓడ, నీటి ప్రయాణ పర్యాటకాన్ని అభివృద్ధి పరచుటకు అనువైన మార్గాల గుర్తింపు, చేపట్టిన చర్యలు, నైపుణ్యాల అభివృద్ధికి ప్రణాళిక, పెట్టుబడుల ఆకర్షణ చర్యలు, సరళమైన పన్నువిధానం, సమన్వయానికి ఒక సంస్థ ఏర్పాటు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, గజేంద్ర సింగ్ షేఖావత్ వివరణ ఇచ్చారు. పర్యాటక ప్రదేశాలు, ఉత్పత్తులు ఓడ ప్రయాణం అభివృద్ధి పరచి ఉన్నత స్థానానికి తీసుకపోవడం రాష్ట్రాల ప్రధాన భాద్యతని, దేశాన్ని సంపూర్ణ పర్యాటక గమ్యానికి తీసుకొచ్చుటకు కేంద్ర నిధులతో అన్ని ప్రధాన ఓడరేవులు ప్రతినిధులు, మాధ్యమాల సహకారంతో పర్యాటక, నౌకాయాన మంత్రిత్వ శాఖలు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. ఇందులో మిగతా 3లో

## మహాత్మా జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం

### ఘన నివాళులర్పించిన మంత్రి స్వామి, కలెక్టర్, నూకసాని, బీసీ, దళిత సంఘ నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మా జ్యోతి బాపూలే లాంటి మహనీయుల అడుగు జాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను, వారి ఆదర్శాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిభాపూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం ఒంగోలు నగరంలోని నూతన కూరగాయల మార్కెట్ వద్ద మహాత్మా మిగతా 3లో






## జాబ్‌మేళాలో వంద కంపెనీలు

12 లో...

**2549 మందికి నియామకపత్రాలు అందజేత - సుమారు 4800 మంది నిరుద్యోగులు హాజరు**

**ఉద్యోగ పత్రాలు అందజేసిన మాగుంట రాఘవరెడ్డి**

## పేదల సొంతింటి కల సాకారం చేయాలి

### డిసెంబర్ 10 నాటికి ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యం మేరకు డిసెంబర్ 10 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి గృహ నిర్మాణాల పురోగతిపై, ఎంఎస్ఎంఈకు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల స్థాపన) సంబంధించిన సర్వే, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీడీ, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పేద కుటుంబాల మిగతా 3లో

## సమర్ధవంతంగా నీటి సంఘాల ఎన్నికలు: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: నీటి సంఘాల ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల ఎన్నికల నిర్వహణపై జల వనరులు, రెవిన్యూశాఖ అధికారులతో గురువారం కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయకట్టు భూములలో పంటలు సాగు చేస్తున్న రైతులందరికీ ఓటు హక్కు ఉండాలని కలెక్టర్



చెప్పారు. డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల అధికారుల నియామకం, తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సి సి ఆర్‌సి కార్డుదారులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలోని అధికారులకు డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఐదో తేదీన ఎన్నికల ప్రకటన జారీ చేయాలన్నారు. డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో 1,944 టెరిటోరియల్ కానిస్టెన్సీస్ ఉన్నాయన్నారు. ఇందులో ఒక్కొక్క సభ్యుడి ఎన్నిక మిగతా 3లో




## ఉచిత వైద్య శిబిరం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఏషియన్ వాస్కులర్ హాస్పటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో, చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం చెరుకుపల్లి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఒకటో తేదీ ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు డాక్టర్ జి వి పవన్ కుమార్ మిత్ర బృందంతో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుంది. అని చెరుకుపల్లి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు విస్సం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది నవీన్, మధు, చెరుకుపల్లి ఆర్యవైశ్య కోసేధికారి గొడవర్తి శ్రీ ఆంజనేయులు, గొల్లపూడి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి: శివ ప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరానికి వ్యాయామం చాలా అవసరం అని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని గుళ్ళ పల్లి గ్రామంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జి జిమ్ ఫిట్నెస్ క్లబ్ ను శివప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, బాపట్ల పర్మినెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, వంగర చక్రవర్తి, కందుల వెంకటేశ్వరరావు, నాగుల నరేంద్ర, కట్ల బాబు, మండవ తాతాజీ, కాటూరి పిచ్చయ్య, కాటూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేయండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సమీక్ష సమావేశం టౌన్ హాల్ కం రిక్రియేషన్ సెంటర్ నందు జిల్లా అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యూనియన్ బలోపేతం జర్నలిస్ట్ మిత్రుల సమస్యల పరిష్కారానికై సూచనలు, సలహాలు, తీర్మానాల అమలు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గౌరవ సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు .ఈ సమావేశంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ముళ్లకంప తొలిగింపు



వెలిగండ్ల , మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీ పరిధిలోని గుడిపాటిపల్లి కాలనీలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ పర్యవేక్షణలో రోడ్లకు ఇరు వైపుగా మొలిచిన ముల్లకంపను జెసిబి సహాయంతో క్లియరెన్స్ చేపించారు ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రతలో భాగంగా రోడ్ల సుబ్రం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో ఎలాంటి పిచ్చి మొక్క లు మోలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొనిలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, గోన ఇమ్మానియేల్, గోన సాల్మన్, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల సమావేశం జరపాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: డిసెంబర్ 7వ తేదీన జరగనున్న ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల సమావేశం పండుగ వాతావరణం లో జరపాలని మండల ప్రత్యేకాధికారి/జిల్లా అటవీశాఖాధికారి ఎల్ భీమయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం మధాహ్నం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సభకు ఎంపీడీవో బి సింగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అటవీశాఖాధికారి భీమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు ఎడవ తేదీ మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరపాలని, నూరుశాతం విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు నమోదు అయ్యేలా చూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అనుకున్నది సాధించే మనస్తత్వం అని, ఇప్పటికే ఎన్నో కార్యక్రమాల ద్వారా వాటిని రుజువు చేశారని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు తగు సూచనలు చేశారు.

# డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ అండ్ బాపట్ల డివిజన్ సబ్ డిస్టిక్ లెవెల్ అడ్వైజరి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ టీనేజ్ ప్రెగ్నెన్సీని తగ్గించడానికి ప్రజల్లో అవగాహన కలిగించాలని పిసిపి ఎన్డిటి అక్ట్ గూర్చి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రతి స్కాన్ సెంటర్ నందు తప్పనిసరిగా పి సి పి ఎన్ డి టియాక్ట్ బోట్లు ప్రదర్శించాలని ప్రతి స్కాన్ సెంటర్ యాజమాన్యం తప్పక పి సి పి ఎన్ డి టి నిబంధనలు పాటించాలని అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి స్కాన్ సెంటర్ రెన్యువల్ చేయించాలని పి సి పి ఎన్ డి టి నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో డి ఏ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు ,డాక్టర్ ఎం సౌజన్య పి ఓ ఆర్ బి ఎస్ కే ,డాక్టర్ రోహిణి రత్నశ్రీ డీపీఎంఓ, గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి ,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సౌధన్య పీడియాట్రిషన్ ,పి ప్రసాదరావు రోజ్ఎన్జీవో మహమ్మద్ ఖాన్ సపోర్ట్ ఎన్జీవో, డిప్యూటీ డెమో బి మరియమ్మ, హెచ్ ఈ అరుణ పాల్గొన్నారు

## రైతులు వరి కోతలు కోయవద్దు



రేపల్లే, మేజర్‌న్యూస్: అల్పపీడన ప్రభావం కారణంగా వరికోతలను రైతులు వాయిదా వేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు రైతులకు సూచించారు. ఈ నెల 28 నుండి డిసెంబర్ 1వ తేది వరకు వర్ష సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిందని రైతులు తొందరపడి వరి కోతలు కోయవద్దని తెలిపారు. ఇంతకు ముందు వరి కోతలు కోసిన రైతులు కుప్పలు వేసి పంటలను కాపాడుకోవాలని కోరారు. హార్వేస్టర్ ద్వారా వరి కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. వరి కోతలు కోసిన వారు మాత్రం కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. దళారులను నమ్మి మోసవద్దని, రైతులు తమకు నచ్చిన మిల్లుకు ధాన్యం విక్రయించుకునేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. వాతావరణం అనుకూలించే వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని విజయబాబు తెలిపారు.

## నాటు సారా ఆరోగ్యానికి హానికరం



బాపట్ల, మేజర్‌న్యూస్: నాటు సారా సేవించడం అనేది ఆరోగ్యానికి హానికరం కావున ప్రజలు హానికరమైన ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు బాపట్ల ప్రొఫెషన్, ఎక్సైజ్ సిఐ పాలపర్తి గీతిక. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, మంగళగిరి ఆదేశాల మేరకు బాపట్ల మండలంలోని స్టువర్టుపురం గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారాయి కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ఎస్ టి ఎఫ్ మంగళగిరి ఈ ఎస్ మధుబాబు ఆధ్వర్యంలో, ఎన్ఫోర్స్మెంట్-ఒంగోలు ఏ ఈ ఎస్ జనార్దన్ రావు, ఈ ఎస్ టి ఎఫ్ బాపట్ల ఏ ఈ ఎస్ బి వెంకటేశ్వర్లు, చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ పి నాగేశ్వరరావు, బాపట్ల ప్రొవిజన్ ఎక్సైజ్ సీఐ పి గీతిక సిబ్బందితో కలిసి స్టువర్టుపురం గ్రామంలో ఉమ్మడి దాడులు నిర్వహించగా 10 లీటర్ల నాటు సారా సీజ్ చేసి, నాటు సారా తయారీ కోసం దాచి ఉంచిన మొత్తం 700 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసి, ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు సీఐ గీతిక చెప్పారు. ఈ దాడులలో బాపట్ల స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక, ఈ ఎస్ టి ఎఫ్, బాపట్ల సబ్-ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్. ఏ.ఎస్.ఏ కిట్స్ పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి జీవితంలో విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. గురువారం శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి జీవితం చాలా ప్రాధాన్యమైనదని అలాగే విజ్ఞానాన్ని కూడా జోడిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి రామాంజనేయులు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం హర్షించదగిన విషయం అన్నారు. ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టులు తయారు చేయడం వల్ల వారిలో ఉన్న సృజనాత్మకత బయట ప్రపంచానికి తెలపవచ్చని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాసరావు, నాసా ఇంచార్జ్ నాగ సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న వెల్లటూరులో గీతా జ్ఞాన కర్పూర యజ్ఞం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం లోని వెల్లటూరు గ్రామంలో నున్న గీతాజ్ఞాన మందిరంలో డిసెంబరు 1వ తేదీ ఉదయం 5 గంటలకు శ్రీకృష్ణ భగ వానున కు షోడశ నామ పూజలు, అభిషేకములు జరుగుతాయని గీతా మందిర నిర్వాహకురాలు వనజాక్షమ్మ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం10 గంటలకు గీతా గురూజీ పందిరి శ్రీశైలం ఆధ్వర్యంలో గీతా కర్పూర యజ్ఞం నిర్వహిస్తున్నట్లుగా గీత జ్ఞానాశ్రమ పండితులు వంగర చలమయ్య సిద్ధాంతి తెలిపారు.

## విద్య తో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు బాయ్స్ హైస్కూల్ లో 9వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులలో భాగంగా బ్యాంకింగ్ మరియు రీటైల్ కోర్సెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం ఇండస్ట్రియల్ విజిట్ కోసం స్థానిక రిలయన్స్ స్మార్ట్ బజార్ లో కంప్యూటర్ వినియోగం ద్వారా బిల్లింగ్ మరియు వినియోగదారుల జాగ్రతలు స్టోర్ మేనేజర్ వేంకటేశ్వర రావుగారు సిబ్బంది వివరించారు. బ్యాంకింగ్ విద్యార్దులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కి తీసుకెళ్లటం జరిగింది. ఇటువంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులలో నైపుణ్యం పెంపొందిస్తుందని సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్క్రమానికి వృత్తి విద్య అధ్యాపకులు చంద్ర శేఖర్ గారు, కిరణ్మయి గారు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మందులు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు నగరం మండలంలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ జాన్ ప్రసాద్, విశ్వేశరం ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గురువారం విద్యార్థులకు రక్తహీనత మరియు ఫిజికల్ వైద్య పక్షులు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలకు పర్సనల్ హైజిన్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓఎస్ బాబు రావు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఇంటి పనులు ఆన్లైన్ ప్రక్రియ పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామం లో ఉన్న సచివాలయంలో ఇంటి పనుల డిజిట రేజేషన్ ఎంట్రీ ప్రక్రియను ఈవో ఆర్ డి ఏడుకొండలు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా డిజిటల్ ఆపరేటర్ను ఈ ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేపట్టాలని ఇప్పటివరకు ఎన్ని చేశారు వాటి వివరాలు సేకరించారు అంతేకాక గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పంచాయతీ కార్యదర్శి కు సూచించారు ఈయనతో పాటు పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.






## బర్త్ సర్టిఫికెట్ కావాలా అయితే 10వేలు కొట్టు... సర్టిఫికెట్ పట్టు

కంభంమేజర్‌న్యూస్: ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ రంగాల ప్రోత్సాహకాలకు సాంకేతికపరమైన అవసరాల నిమిత్తం ప్రజల అవసరాలను ఆసరాగా భావించి కొందరు ఆధార్ csc కేంద్రాలలో ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అవసరాన్ని బట్టి ప్రజల నుండి ప్రభుత్వ నిబంధనల ధరలకు భిన్నంగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. గురువారం కంభం పట్టణం కాలేజ్ ఎదురుగా నిర్వహిస్తున్న ఆధార్ csc సెంటర్ నిర్వాహకుడు బీసీ సామాజిక విద్యార్థి బర్త్ సర్టిఫికెట్ నిమిత్తం అక్షరాల పదివేల రూపాయలు డిమాండ్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు కొందరు ఇదే అదునుగా భావించి కేవలం 150 రూపాయలు మరియు 200 రూపాయల లో ఉండవలసిన ధరలు పదివేల రూపాయలు డిమాండ్ చేయడంతో దిక్కుతోచని స్థితిలో విద్యార్థి అయోమయ పరిస్థితి ఈ క్రమంలోవాస్తవ పరిస్థితులు స్థానిక కంబం ఎంపీడీఓకి ఫిర్యాదు చేశారు. విచారించి చర్యలు తీసుకోవలని ఎమ్మార్పిఎస్ నేదరపల్లి జయరాజ్ కోరారు.

## శ్రీత్రిముఖదుర్గాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబసభ్యులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం సందర్భంగా గురువారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరినాగేశ్వరరావు సతీమణి శ్రీమతి సౌజన్య కుమారుడు అవినాష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా స్థానిక జలపాతం సందర్శించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనలమేరకు ఎమ్మెల్యే ఇంటూరి సతీమణి సౌజన్య కుమారుడు అవినాష్‌లను దేవస్థానం పట్టువస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈసందర్భంగా భైరవకోన విశిష్టత గురించి ఎమ్మెల్యే సతీమణి సౌజన్య అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబసభ్యులు, దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## ఆలోచింప చేసిన 'కవనవిజయం'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నేతృత్వంలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగుశాఖ పక్షాన కీ.శే నాగభైరవ కోటేశ్వరరావు విరచిత 'కవనవిజయం' సాహిత్య రూపకం 515వ ప్రదర్శన గురువారం సిద్ధార్థ ఆడిటోరియంలో అద్భుతం హృద్యంగా సాగింది. తొలుత సింహాద్రి జ్యోతిర్మయి కవులను సభకు పరిచయం చేశారు. డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ప్రయోక్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. ఏడుకొండలు (ప్రబంధకవి), నల్లే ప్రసాద్ (భావకవి), కప్పగంతు జయరామయ్య (అభ్యుదయ కవి), ఈదుమూడి ఆంజనేయులు (విప్లవకవి), డా. నూనె అంకమ్మరావు (దిగంబరకవి), డా. బీరం సుందరరావు (దళితకవి), తేళ్ళ అరుణ (స్త్రీవాద కవయిత్రి), కసుకుర్తి శ్రీనివాసరావు (సినీకవి), నూకతోటి శరత్ బాబు(ప్రజాకవి), ఈదుమూడి జయంతి (నవలారచయిత్రి), బత్తుల బ్రహ్మారెడ్డి (క్లార్క్ సూర్యారావు) కవితాగానం చేసి అలరింపచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ సాహితీ, కళాసంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పందిస్తూ ఈ సాహిత్య కార్యక్రమం ద్వారా ప్రముఖ కవుల పదునైన భావాలను, వారి సాహిత్య ప్రయోగాలను తెలుసుకోగలిగామన్నారు.





## మహాత్మా జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి** అన్సారియా, ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత, వివిధ బిసి సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మహనీయులు మహాత్మా జ్యోతి బా పూలే అని, వారిని మనమంతా స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని మన ప్రకాశం జిల్లాను కూడా ఒక సమసమాజ సమగ్రాభివృద్ధికి, వంద శాతం అక్షరాస్యత జిల్లాగా మార్చడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మానాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అంజల, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, ఎస్. సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు నీలం నాగేంద్ర రావు, గంట సుబ్బారావు, దారా అంజయ్య, బంకా చిరంజీవి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డిఈ, ఏఈ లు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని పురుషోత్తం పల్లె దారిలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం నాడు పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఏఈ రమేష్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డును పరిశీలించి స్థానిక ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్మాణ పనులలో తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను, సలహాలను ఇవ్వడం జరిగింది. అలాగే నిర్మాణం పూర్తయిన పనులను ఎప్పటికప్పుడు పై అధికారులకు సమాచారం అందించి రికార్డులు తయారు చేసే ఉంచాలని, నిర్మాణం చేపట్టని పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించడం జరిగింది. అనంతరం రోడ్డు నిర్మాణ పనుల వద్ద కూలీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి, చేపడుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ఏ ఈ ఈరయ్య, కాంట్రాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బక్కా వెంకటేశ్వర రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఒంగోలు నీటి పరీక్షా కేంద్రం జూనియర్ అసిస్టెంట్ బక్కావెంకటేశ్వర్ రెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలియజేశారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగి బాధ్యతలు ఒకవైపు, హక్కులు మరోవైపు ఉంటాయని ఉద్యోగుల హక్కులను కాపాడేది సంఘమేనని వినుకొండ రాజారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డికి బొకే అందజేసి అభినందిస్తూ సంఘం కార్యవర్గ సభ్యులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ జయప్రకాష్, కోశాధికారి శివకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాణి, నాగేశ్వర్ రెడ్డి రామకృష్ణ, వెంకట్రావు తదితరులు పాల్గొని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన బి.వెంకటేశ్వర రెడ్డిని అభినందించారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న 12 టిప్పర్లు, 2 జేసీబిలు సీజ్

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న 12 టిప్పర్లు, 2 జెసిబిలు సీజ్ చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గుండ్లకమ్మ పరివాహ ప్రాంతానికి ఆనుకొని ఉన్న పాత బూరేపల్లి కొండ వద్ద బుధవారం అర్ధరాత్రి గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు దాడులు నిర్వహించి 12 టిప్పర్లను 2 జెసిబిలను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది.

## పేదల సొంతింటి కల సాకారం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12 తేదీన లక్ష ఇళ్ళను సామూహికంగా ప్రారంభోత్సవాలు చేపడుతున్నందున, జిల్లాలో 3,800 ఇళ్ల నిర్మాణ లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 1436 ఇళ్ళు పూర్తి చెయ్యడం జరిగిందని, మిగిలిన ఇళ్ళ నిర్మాణాలను రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని డిసెంబర్, 10వ తేదీనాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస రావు, జడ్పి సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, సంబంధింత శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

**మొదటి పేజీ తరువాయి** కార్యాలయాల ఏర్పాటు, చార్జీలు తొలగింపు, తగ్గింపు, విదేశీ వస్తువులపై రవాణా చార్జీలు తొలగింపు, జి.ఎస్.టి. పన్ను తగ్గింపు, వీసా సౌకర్యాలు పొడిగింపు, అన్ని సంస్థలకు పనులకు ఒకే రకమైన సేవలు ఏర్పాటు ముఖ్యమైనవని తెలిపారు. పర్యాటకం అభివృద్ధికి పర్యాటక మంత్రిత్వ శాఖ అన్ని విభాగాలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని, విదేశీయులు, సంస్థలు దేశంలో నిర్వహించే ఓడ కార్యకలాపాలపై తగిన పన్ను విధింపు, ఆదాయ పన్ను మినహాయింపుకు 2024-25 కేంద్ర బడ్జెటులో అనుమతించడం జరిగిందని, ఈ చర్యలతో దేశంలో ఓడ, నీటి ప్రయాణ పర్యాటకం బాగానే అభివృద్ధి చెందుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## సమర్ధవంతంగా నీటి సంఘాల ఎన్నికలు: కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి** జరగాలన్నారు. 170 నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరపాలన్నారు. డిసెంబర్ 11వ తేదీన 22 డిసి (కాల్వ కమిటీలు) ఎన్నిక జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 14న కెడబ్ల్యూడి (పశ్చిమ కృష్ణ డెల్టా) ప్రాజెక్ట్ కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జల వనరుల శాఖ ఎస్ఈ అబూతలీమ్, ఈ ఈ వెంకటరత్నం, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## 30న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 30వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మాగుంట పర్యటన వివరాలను తెలిపారు. 30వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి ఒంగోలులో ప్రకాశం భవనం వద్ద నున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో జరుగు దిశా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

7కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. డిసెంబర్ 1వ తేదీన 7.30కి ఒంగోలులో మాగుంట కార్యాలయం లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 8కి ఒంగోలులో వివిధ ప్రాంతాలలో పి.వి.ఆర్. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో మాగుంట అభిమానులు నిర్వహించు మాజీ ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 9.30 గంటలకు కలెక్టర్ ఆఫీసు నుండి జరుగు ఎయిడ్స్ ర్యాలీలో ఉంటారు. మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

### పోయినది

వల్లభరెడ్డి ధర్మేంద్రరెడ్డి తండ్రి పోలిరెడ్డి డోర్ నెంబర్ 14-6-1/2 చదలవాడవారివీధి బాపట్ల పట్టణం బాపట్ల జిల్లా నాకు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 11304/26.10.2006, 911/2014 మా ఇంటి వద్ద నుండి బైక్ మీద వెళుతుండగా బాపట్ల క్లాక్ టవర్ వద్ద పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ వారికి గాని ఈ క్రింది నెంబర్ 9642768888కి గాని తెలియ జేయగలరు.

## వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఆరోగ్య హాస్పిటల్ ని ప్రారంబించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, తెలుగుదేశం,జనసేన, బీజేపి,నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్డు వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, తాతా జయప్రకాష్ నారా యణ, పమిడి భాస్కర్ రావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్తపాలెంకు చెందిన గూడుబోయిన శివకోటిరెడ్డి ఇల్లు ప్రమాదశత్తు అగ్ని ప్రమాదం జరగగా బాధితులను బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. టీడీపీ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, పంచాయతీ కార్యదర్శి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య యాదవ్ సమక్షంలో పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుండి తెదేపా కూటమి పార్టీలోకి వలసలు జోరు కొనసాగుతుంది. ఇప్పటికే పలు వార్డులు కౌన్సిలర్లు ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్ల గల టిడిపి కార్యాలయంలో వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు గుంటూరు మాధవరావు, వైసీపీ నాయకుడు మల్లి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి సైమాన్, ఎం అరుణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండవల కప్పి ఎమ్మెల్యే కొండయ్య సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్నంతో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఇతర పార్టీల నుండి టిడిపి కూటమి పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని. అందరినీ కలుపుకొని పోయి చీరాల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సిఎస్ పురం,మేజర్‌న్యూస్,,మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి తిరుపతిరెడ్డి కుమారుడు మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి బ్రదర్స్ బెంగుళూరు నగరంలోని బనసవాడ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశం సందర్భంగా గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు మండల టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి పూజాకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి చెరుకుపల్లి తిరుపతిరెడ్డి కుమారులకు గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వెంట మండలానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

## బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: షాట్ పుట్ లో బంగారు పతకం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ నాగరాజు గారిని పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన కూలీ సాంబశివరావు గారిని ఈరోజు చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గారు వారిని అభినందించి శాలువాతో సత్కరించారు . చీరాలకు మంచి పేరు తెచ్చినందుకు వారిని అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అంతర్జాతీయ స్థాయిలో సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ తారీకు సెలవు ముందు రోజు పెన్షన్ పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు డిసెంబర్ నెల నగదును ఈనెల 30వ తేదీన పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీపై జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎండీవోలు, తహసిల్దార్లతోను మాట్లాడారు. పింఛన్ నగదును ముందస్తుగా ఇస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలని కలెక్టర్ చెప్పారు. డిసెంబర్ ఒకటో తేదీన ఆదివారం సెలవు రోజు కావడంతో ముందస్తుగానే నగదు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో ముందుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశించారు. 30వ తేదీన పింఛన్ ఇస్తామనే విషయాన్ని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయాల సిబ్బంది చెప్పాలన్నారు. ఈ విషయంపై విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి డి పద్మజ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబాడీ పోటీల ఏర్పాటును పరిశీలించిన బృందం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: హైస్కూల్లో డిసెంబర్ 5 నుండి 8వ తేదీ వరకు సూదున గుంట ఫౌండేషన్, జిల్లా కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి 71వ స్త్రీ పురుషుల , కబాడీ పోటీలో ఏర్పాటులను గురువారం సాయంత్రం కబాడీ అసోసియేషన్ బృందం, నిర్వాహకులు పరిశీలించారు డిసెంబర్ 5 నుండి 8వ తేదీ వరకు సంత నూతలపాడు హైస్కూల్లో సాయంత్రం ఐదు గంటల నుండి 9 గంటల వరకు ఫ్లడ్ లైట్స్ వెలుతుర్ల, తివాచీల మధ్య రాష్ట్రస్థాయిలో ఘనంగా నిర్వాహకులు స్త్రీ పురుషుల కబాడీ పోటీలను చేపడుతున్నట్టు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు తెలిపారు. సూదున గుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ ఎన్నారై డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్, నిర్వాహకులు సూదునగుంట కృష్ణమూర్తి లు రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు భాస్కరరావు పేర్కొన్నారు. ఇందు నిమిత్తం రాష్ట్రస్థాయిలో స్త్రీ పురుషులకు సంబంధించి 26 టీములు విచ్చేస్తున్నట్టు భాస్కర్ రావు వెల్లడించారు స్త్రీ పురుషులకు సంబంధించి నాలుగు కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

# పాల పదార్థాలలో కల్తీ జరిగితే కఠిన చర్యలు



ముండ్లమూరుమేజర్ న్యూస్.పాలతో ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలలో కల్తీ జరిగినట్లు నిరూపణ అయితే అటువంటి పాల కేంద్రాలపై, డైరీలపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆహార భద్రత అధికారి ప్రభాకర్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ముండ్లమూరు మండలం పోలవరం పంచాయతీ పరిధిలోని చంద్రగిరి వద్ద ఉన్న శ్రీ రామ్ శరణ్య డైరీ లో తయారు చేస్తున్న పాలకోవా, నెయ్యి, పన్నీరు, పాల పిండిలో కల్తీ జరుగుతున్నట్లు సమాచారం రావడంతో దర్శి సిఐ వై రామారావు, ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు సంయుక్తంగా గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ డైరీలో పాలకోవా, పన్నీరు, నెయ్యి పాలపిండి ఇతర పాల పదార్థాలు తయారుచేసి తక్కువ ధరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో విక్రయం చేస్తున్నారు. ఆరు రకాల పాల పదార్థాలు శాంపిల్స్ సేకరించి హైదరాబాదు ల్యాబ్ కు పంపిస్తున్నట్లు, ఈ ఆహార పదార్థాలలో ఎంత మేరకు కల్తీ జరిగిందని ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై నాగరాజు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు నరసింహారావు శివతేజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వెలుగులతో క్రిస్మస్ కాంతులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం వారిపాలెంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని ప్రార్ధనా మందిరం ఆలయానికి విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంలో క్రిస్మస్ సందడి నెలకొంది వేకువ జామునే ప్రార్ధన మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు.

## రూ 90 వేల చెక్కును అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామానికి చెందిన బదూరుల్లా బేగ్ అనారోగ్యంతో బాధప డుతున్నారు. సర్జరీకి అవస రమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ ఓ సి)చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదు పరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపం లో రూ.90,000లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరయిన మొత్తాన్ని బదూరుల్లా బేగ్ కు చెక్కు రూపంలో శాసనసభ్యులు ఆనందబాబు అందజేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో గల జ్యోతిబాపూలే విగ్రహానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం,విద్య, సమానత్వం ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందని అహర్నిశలు పోరాడిన మహనీయులు జ్యోతిబాపూలే అని ఎమ్మెల్యే కొనియాడారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: ప్రజా ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి కార్యక్రమం గురువారం బాపట్లలో జరిగింది. స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళలకు విద్య అవసరమని గుర్తించిన మేధావిగా అభివర్ణించారు. ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రాజేష్ దాసు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ తెన్నేటి కార్యాలయంలో ...



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు మహాత్మ పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎంపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పులమాలలు వేసి నివాళి అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్క ప్రకాష్, జి దుర్గ ప్రసాద్, కె కొండలు, మణిక్యారావు, నిలంబరం, జ్యోతి ప్రసాద్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందిని రేషనలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఉంది

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



కొండేపి మేజర్న్యూస్: సచివాలయ సిబ్బందిని రేషనలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామ వార్డు సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు గురువారం కొండపి మండలం పెట్లూరులో గ్రామ సచివాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులు పరిశీలించిన మంత్రి రికార్డుల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బందిని రేషనలైజేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు సేవలన్నీ ప్రజలకు సకాలంలో అందించాలని ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా చిన్నారులతో మంత్రి కొద్దిసేపు ముచ్చటించారు వంట ఆహారం విషయంలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి మంత్రి సూచించారు.

# రూ.5.5కోట్లతో బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే బిఎన్ శంకుస్థాపన





నాగులుప్పలపాడు, మేజర్న్యూస్: మండలం పరిదిలోని ఉప్పుగుండూరు టూ మాచవరం రోడ్డు మధ్యలో పి.ఎం.జె.ఎస్.వై పథకం కింద మంజూరైన రూ.5.5కోట్లతో నిర్మాణం చేస్తున్న రెండు బ్రిడ్జిలకు గురువారం సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్.విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు రమణయ్య, జె.ఈ పి.ఎస్.ఎన్ కుమార్, ఎం.పీ.డి.ఓ నాగలక్ష్మి, స్నేహ కాంట్రాక్టర్ ఆంజనేయులు, బొడ్డు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, కనగల శ్రీనివాసరావు, అంజి రెడ్డి, పీకా బైరాగి, శివ పార్వతి, మెట్టు సుబ్బయ్య, కొనిజెటి ధనుష్, సాయి చరణ్ మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు భరోసా

**-ప్రతి తెలుగుదేశం కుటుంబానికి భద్రత**

**-ప్రతి ఒక్కరు విధిగా సభ్యత్వాన్ని తీసుకోవాలి**

**-తెలుగుదేశంతోనే కార్యకర్తలకు సంక్షేమం**

**-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



బాపట్ల, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు భరోసా అని ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేయించుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కొండంత భరోసాగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డిసెంబర్ 2 వరకు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరితో సభ్యత్వాన్ని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రూ.100లతో ఐదులక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి మట్టి ఖర్చులు నిమిత్తం వెంటనే 10000 సాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఉండడం గర్వకారణం అన్నారు. ప్రతిపక్షంలో సైతం కార్యకర్తలకు అనుక్షణం యువనేత లోకేష్ అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు స్వయంగా సభ్యత్వాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు జరిగిందన్నారు.

# నారా రామ్మూర్తినాయుడుకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు దశదిన కర్మ నారా వారిపల్లెలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో పాటు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో కలసి మాట్లాడారు.

# రామ్మూర్తి నాయుడుకి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఘన నివాళి



దర్శి, మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమెల్యే నారా రామ మూర్తి నాయుడు మృతి టిడిపికి తీరని లోటని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నారావారిపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని దర్శి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా రోహిత్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్తో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు కలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రకాశంలో పర్యటక ప్రాంతాలను అభివృద్ధిచేయాలి

## ఛైర్మన్ నూకసానికి డిసీసీ అధ్యక్షులు సైదా బృందం వినతి



ఒంగోలు, మేజర్న్యూస్: విజయవాడలో ఏపీ టూరిజం కార్పొరేషన్ కార్యాలయంలో ఏపిటిడిసి ఛైర్మన్ నూకసాని బాలాజీని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా, జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి జిల్లాలో తమ కార్పొరేషన్ ద్వారా కొత్తపట్నం బీచ్, భైరవకోన, చందవరం బౌద్ధారామ క్షేత్రం, పాదిలి లక్ష్మీనరసింహ స్వామి కొండ, నెమలి గుండ్ల రంగ నాయక స్వామి ఆలయంతో పాటు జిల్లాలో పార్కుల నిర్మాణం, కాటేజీల నిర్మాణం, టూరిజం అభివృద్ధికి పాటుపడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలపార్టీ సమన్వయకర్తలు బి. ఆర్.గౌస్, పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, పగడాల రంగస్వామి, దేవరపల్లి సుబ్బారెడ్డి, మేడబలిమీ వెంకటేశ్వరరావు, బొడ్డు సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు, సుధీర్, గోపి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్న్యూస్:మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను, సమాజసేవా భావాన్ని మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లాపోలీసు కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, డిపివో ఏవో రామ్మోహనరావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్న్యూస్: రైతు సంక్షేమ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని జిల్లాసంయుక్తకలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. గురువారం జేసి ఛాంబర్లో కెఎంఎస్ 2024-25వ సంవత్సరానికి ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్మిల్లర్స్తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ను ఉద్దేశించి 13 మంది రైస్ మిల్లర్లు కష్టం మిల్లింగ్ ఆపరేషన్స్లో పాల్గొనుటకు అంగీకారం తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో రైతులు 23,504 ఎకరాలలో వారి పంటను సాగు చేశారని, యు 59547 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడిగా వచ్చునని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు 178 రైతులు సంక్షేమ కేంద్రాలలో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం రవాణా చేయుటకు వాహనాలను జీపిఎస్తో సిద్ధం చేయాలని, కావాల్సిన హమాలీలను కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. డిసెంబర్ రెండవ వారంలో వరికోతలు ప్రారంభం అవుతాయని, ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రూ.11కోట్లు బ్యాంక్ గారెంటీలను సమర్పించాలని, రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జి. వరలక్ష్మి, జిల్లా మేనేజరు, పౌర సరఫరాల సంస్థ, ఎ. పద్మశ్రీ జిల్లా పౌర సరఫరాల అధికారి, యస్. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, బి.శ్రీనివాస రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్, ప్రకాశం జిల్లా రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

# హుండాయ్ కంపెనీకి ప్రకాశం విద్యార్థులు ఎంపిక



కందుకూరు, మేజర్న్యూస్: రెండు లక్షల రూపాయల వార్షిక వేతనంతో 40 మంది ఫైనల్ యర్ విద్యార్థులు హెూండాయ్ ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. గురువారం కంపెనీ హెచ్ఆర్ మౌలాలి, కుతుబ్కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 77మంది విద్యార్థులు హాజరు కాగా 40 మంది ఉద్యోగా అర్హులుగా నిర్ణయించారని డాక్టర్ విజయ శ్రీనివాస్ తెలిపారు. పముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారిగా 40 మంది విద్యార్థులకు ఎంపిక కావడం కాలేజీ విద్యార్థులు సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఎమ్మెల్యే కందులకు రూ.లక్ష చెక్కు అందజేత




మార్కాపురం, మేజర్ న్యూస్: వరద బాధితుల సహాయా ర్థం ఎస్ సి వి కె ఎస్ సి వి కె రీడింగు లు నిలయం ఆధ్వర్యంలో రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని గురువారం వారి కార్యాలయంలో రీడింగ్ రూమ్ కమిటీ ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు పఠాన్ హుస్సేన్ ఖాన్, ఆర్కెజి నరసింహం తదితరులు కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, మాలపాటి వెంకటరెడ్డి, ఇనుపకోల్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

## పూలే వర్ధంతి కార్యక్రమం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు గల ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆదేశాలమేరకు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బాపట్ల పట్టణ వైసీపీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గవిని కృష్ణమూర్తి, మండల వైసీపీ అధ్యక్షులు కోకి రామవరెడ్డి, కర్లపాలెం మండల అధ్యక్షులు నర్రా ఏడుకొండలు, బాపట్ల జిల్లా వైసీపీ బీసీ విభాగం అధ్యక్షులు పీటా వేణు ఘన నివాళులు అర్పించారు.

## చీమకుర్తిలో జ్యోతిరావు పూలే కు నివాళులు



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల పూలే విగ్రహానికి బీసీ నాయకులు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు, మండల పెన్షన్ దారుల సంఘ అధ్యక్షులు మర్రి లక్ష్మీనా రాయణ,చల్లా శ్రీనివాసరావు, గుద్దంటి శ్రీనివాసరావు, వడిసా వెంకటేశ్వర్లు, ప్రజాకవి పిన్నిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ...



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారతదేశానికి మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకుని ఏపిఎం శ్రీమన్నారాయణ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఊహరాణి ఎంపీడీవో కార్యాలయం ఏవో జలజ,శ్రీనిధి జిల్లా ఏటీఎం నాగబాబు, శ్రీనిధి మేనేజర్ అశోక్, సీసీలు రజనీకుమారి, నరేంద్ర,అకౌంటెంట్ శిరీష మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వెలిగండ్లలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెలిగండ్ల ప్రధాన రహదారికి ఇరువైపుల సైడ్ కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్త,చెదరాన్ని తొలగించే పనులు సర్పంచి పాతకోట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి



గుర్రం బాబు పర్యవేక్షణలో కూలీల ద్వారా చేపట్టారు. కాలువల్లో ఎక్కడ మురుగు నీరు అక్కడే నిలువ ఉండి దుర్వాసన వెధజల్లేది .దీనికి తోడు దోమలు, ఈగల వ్యాప్తికూడ పెరిగిందని, కాలవల్లో మురుగు మట్టి తీయడం వల్ల పారిశుధ్యం మెరుగు పడుతుందని గ్రామస్తులంటున్నారు. పనులు చేయిస్తున్న సర్పంచి కార్యదర్శులకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# గెలిస్తే ఇల్లు కట్టిస్తానన్నా ఎమ్మెల్యే ఎక్కడ?: జెబీ భాగ్య శ్రీధర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి బాపట్ల పట్టణ రాజీవ్ గాంధీ కాలనీ మూడో వార్డు గడపగడపకు తిరుగుతూ 60 గడపలో 100 కుటుంబాలుగా నివసిస్తున్న యానాదుల జీవితాల్లో వెలుగులు నింపుతానంటూ ప్రచారంలో పాల్గొని గెలిచిన వెంటనే మీ అందరకు పక్కా ఇల్లు కట్టిస్తానని మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సార్ మీరు ఎక్కడ ? అని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెబీ శ్రీధర్. బాపట్ల పట్టణం మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీ గత రెండు నెలల కిందట కురిసిన వానలకు చెరువులు తలపిస్తుంది ఆ ప్రాంతం అధికారులు వస్తున్నారు పోతున్నారు కానీ ప్రయోజనం ఉండట్లేదని గత 20 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలోనే చిన్న గుడిసెలు వేసుకొని నివసిస్తున్నామని వాన పడితే పరిస్థితులు



దారుణంగా ఉంటాయని విషపురుగులు, పాములు సంతరిస్తుంటాయని పిల్లా పెద్ద రోడ్డు మీదకు రావాలన్న భయం భయంగా వస్తున్న పరిస్థితిని దుర్వాసన వెదజల్లుతుందని విష జ్వరాల బారిన పడుతున్నామని కరెంటు లేదని, మంచినీరు సరఫరా కుళాయిలు లేవని, ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని మా గోడు ఆలకించే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్ పాల్గొన్నారు.

# ప్రతి మహిళ లక్షాధికారి అవ్వాలనే లక్ష్యంతో ఋణ సౌకర్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రతి మహిళ లక్షాధికారి అవ్వాలనే లక్ష్యంతో ఋణ సౌకర్యం కల్పించి సాంకేతిక శిక్షణ ఇప్పిస్తున్నట్లు వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. పార్ధనా గీతంతో సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశం నందు గత సంవత్సరం సాధించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించడం జరిగినది. బ్యాంకు రుణాలు 827 సంఘాలకు 45 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి రుణాలను 208 సంఘాలకు 5,50,26,000/-, సామాజిక పెట్టుబడి నీది ద్వారా 22,



25,000/లు యిప్పించడం జరిగినదన్నారు. ఎఈ సమావేశానికి వివో అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సీసీలు, అకౌంటెంట్ హాజరయ్యారు.

# హెచ్ ఐవి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దు: ఏం ఈవో

మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మనోభావాలు ఆత్మస్థైర్యం కోల్పోయే విధంగా వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ వారి పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని మార్టూరు మండల విద్యాశాఖ అధికారి ఎం సి హెచ్ వస్రం నాయక్ పేర్కొన్నారు.గురువారం డిసెంబర్ 1 2024 అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని బాపట్ల జిల్లా ఇంటిగ్రేటెడ్ స్టాటజీ ఫర్ హెచ్ఐవిఎయిడ్స్ ప్రివెన్షన్ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం (దిషా ) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ చట్టం 2017 పై మార్టూరు మండలంలోని అంగన్వాడి వర్కర్స్ కు




అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసీటీసీ కౌన్సిలర్ శానం, శ్రీనివాసరావు ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ పద్మ, శ్రీదేవి హెల్ప్ టి ఐ మార్టూరు ఔట్రిచ్ వర్కర్స్ కే దుర్గా, జే రూతు, పి ఈ లు రమ్య సరోజినీ సల్మా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరి ఉండాలి: ఎస్సై

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: దొంగతనాలను అరికట్టాలంటే ఆలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసలుగా ఏర్పాటు చేసుకోవాలని జరుగుమల్లి ఇన్చార్జ్ ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో కమిటీ మెంబర్ని పిలిపించి ఈ ఆలయం చుట్టుపక్క సీసీ కెమెరాలు ఉన్నాయా అవి పని చేస్తున్నాయా లేవా అంటూ కమిటీ మెంబర్లతో మాట్లాడాను ఒకవేళ పని చేయని పక్షాన తప్పనిసరిగా వాటిని మరో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ప్రచురించడంతో దొంగతనాలు జరగకుండా ముందు



జాగ్రత్త కొరకు ఆలయ సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అదే మాదిరిగా జంక్షన్ రోడ్లలో షాపులలో చిరు దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ షేక్ నాగూర్ వలి చిరంజీవి ఉన్నారు

# విద్యార్థుల నడుమ చిరంజీవి వంశీ పుట్టినరోజు వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి మానవతా ఛైర్మన్ మువ్వల పార్థసారథి వియ్యంకుడు అయినా తూనుగుట్ల సురేష్, లక్ష్మీప్రసన్న ల కుమారుడు వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా పొదిలి మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పేద మరియు మెరిట్ విద్యార్థులకు రేమాండ్స్ దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మానవతా కార్యాలయంలో మువ్వల పార్థసారథి వారి సతీమణి గీత మరియు మానవతా సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది. కేవలం బట్టలు ఇవ్వడమే కాకుండా టైలర్ ద్వారా కుట్టించి విధ్యర్థులకు అందిచడం గురించి విద్యార్థులు విచ్చేసిన పెద్దలు హర్షం వ్యక్తం



చేశారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఏం.శ్రీని వాసరెడ్డి, మువ్వల గీత ,మానవత కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి కె యల్లమందా రెడ్డి,ఛైర్మెన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి,అధ్యక్షుడు సామంతపుడి నాగేశ్వరరావు,కార్యదర్శి బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కుటుంబాలకు ఆధార్,రేషన్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండి వారి పాలెం సచివాలయం ,అంగన్వాడీ సెంటర్ ,ఎంపీపీ స్కూల్, అక్కిరాజు దిబ్బ ఎస్టీ కలనిలను ఎంపీడీఓ అద్దురి శ్రీనివా సరావు సందర్శించి పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అంది ంచాలని గ్రామ అధికారు లను ఆదేశించారు. ఆధార్ ,రేషన్ కార్డులు లేని ఎస్టీ కుటు ంబాల వారికి కలెక్టర్ గారి ఆదేశా లననుసరించి ఆధార్,రేషన్,జాబ్ కార్డులు మంజూరు చేయా లని కార్యదర్శిని ఆదేశించారు. ఎం ఈ ఓ ఎన్ విజయ, శేష గిరిరావు, వీరాస్వామిరెడ్డి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుభాషిని చిత్రపటానికి నివాళులర్పించిన మాదాసి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే పెట్టుకున్న గ్రామంలో ఇంకొల్లు సుభాషిని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది అయితే గురువారం దశ దిశ కర్మ కార్యక్రమంకు కొండెపి నియోజకవర్గం వైసీపీ మాజీ సమన్వయకర్త మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సుభాషిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ నివాళులు అర్పించడం గ్రామ వైసీపీ నాయకులు చెంచు రెడ్డి జైపాల్ వెంక రెడ్డి పాల్గొన్నారు.

## డ్రైవర్లు నియమాలు పాటించాలి: ఎస్సై కె




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో బైకులను ఆటోలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ టో డ్రైవర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందపురంలో భూ వినియోగంపై పరిశీలన



హనుమంతుని పాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆనందపురంలో జాతీయ వ్యవసాయ విధానంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణ లో భూకమతాలు పంటలు సాగుబడి భూ వినియోగంపై క్షేత్ర పరిశీలన మండల పరిధిలోని ఆనంద పురం మరియు పెద్దారవీడు మండలం ప్రగల్లపాడు గ్రామాలలో నిర్వహించడం జరిగింది పంటను ఈ పంటలో నమోదు చేసేందుకు క్షేత్రస్థాయిలో గ్రామస్థాయిలో వ్యవసాయ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వ అధికారులు క్షేత్ర సాయి పరిశీలన నిర్వహించడం జరిగింది వ్యవసాయ పంటలను ఆన్లైన్లో నమోదు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సూచనలు సలహాలు అం దించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గణాంక శాఖ సహాయ సంచాలకులు శ్రీ జి శ్రీనివాస రావు సీనియర్ గణాంక అధికారి శ్రీ టి రామకృష్ణ జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయము నుండి శ్రీనివాస నాయక్ రమేష్ బాబు మండల వ్యవసా య అధికారి కె.వి రమణ డిప్యూ టీ గణాంకాధికారి శ్రీ సుధాకర్ జీవి ప్రసాద్ ప్రవీణ్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయ కులు సుప్రజ పాల్గొన్నారు.



## ఘనంగా పూలే వర్ధంతి

దర్శి మేజర్‌న్యూస్: స్థానిక దర్శి భవిత కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సభ అన్నవరపు వెంకటేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శి ఎంపీపీ గొల్లపాటి సుధారాణి ఎంఈఓ కాకర్ల రఘురామయ్య కే.రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం కోఆర్డినేటర్ గోపాలుని సుబ్రహ్మణ్యం రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గం అధ్యక్షులు గర్నిపూడి ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎం బ్రహ్మయ్య, మాదిగ మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గట్టుపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

టంగుటూరు మేజర్‌న్యూస్: టంగుటూరు పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెం గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడి చేసి ఆరుగురు పేకాటరాయలను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన పేకాట రాయుళ్ల వద్ద నుండి రూ.13,390 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.మండలంలో పేకాటలు, బెల్ట్ షాపులు నిర్వహించిన సంబంధిత వ్యక్తులు గురించి తమకు ప్రజలు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. పేకాటలు, బెల్ట్ షాపులు వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలందరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## వల్లూరమ్మ దేవస్థానానికి రూ.23లక్షల ఆదాయం



టంగుటూరు మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు భక్తుల హుండీ లెక్కింపులో23,49,769 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి, రమేష్ బాబు తెలిపారు. దేవస్థానంలో గురువారం129 రోజులకు సంబంధించి భక్తుల హుండీలను ఒంగోలు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్ వేణు గోపాల్ హుండీలను లెక్కించగా23,49,769 లక్షల రూపాయల ఆదాయం దేవాలయమునకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే బంగారపు వస్తువులు 72 గ్రాములు, వెండి వస్తువులు 809 గ్రాములు హుండీ లెక్కింపులో వచ్చినట్లు ఈవో రమేష్ బాబు తెలిపారు. దేవాలయ సిబ్బంది మోహన్‌రావు, దేవాలయ సిబ్బంది, అర్చకులు,సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఎమ్మెల్యేను కలసిన గిద్దలూరు బీజేపీ నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో శైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని మహానందిలో మర్యాద పూర్వకంగా కలిసి మహానందిశ్వర స్వామి దర్శనంలో ఎమ్మెల్యేతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్‌వలీ షఫీ, మహానంది మండల తెలుగు దేశం పార్టీ మాజీ ఎంపిటిసి సభ్యులు నరాల మౌళీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ



గిద్దలూరు మేజర్‌న్యూస్: న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి కె.శ్యాంబాబు గిద్దలూరులోని సబ్ జైలును ఆకస్మికంగా తనఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుకున్న వసతులను పరిశీలించారు. విచారణ ఖైదీలకు న్యాయవాది ఉన్నారా,లేరా అని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్‌గా లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తామన్నారు. అందుకు సంబంధించి సంబంధిత న్యాయసేవాధికారసంస్థకు జైలు అధికారుల ద్వారా అర్జీ పెట్టుకోవచ్చు అన్నారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని, క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలు అవుతాయని హితవు పలికారు. బెయిల్ కోసం అప్లికేషన్ పెట్టుకోవచ్చు అన్నారు. ఉచిత న్యాయ సహాయం, బెయిల్స్, న్యాయ సేవాధికార సంస్థల చట్టం గురించి విచారణ ఖైదీలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ యూ.లింగారెడ్డి, సబ్‌జైల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు విచారణ ఖైదీలు ఉన్నారు.

# పనితీరు మార్చుకోరా ఎన్నిసార్లు చెప్పాలి?

**కార్యకర్తలపై ఐసిడిఎస్ సిడిపిఓ ఆగ్రహం**



జరుగుమల్లి మేజర్‌న్యూస్: కేంద్రాల్లో కార్యకర్తలు ఆయాల పనితీరు మార్పు కనిపించడం లేదని ఎన్నిసార్లు చెప్పినా అదే బాటలో ఉన్నట్టు తప్ప మార్పు ఇంకా రాలేదని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం జరుగుమల్లి సెక్టార్ పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఎస్టీ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్‌లో సెక్టార్ సమావేశం సూపర్వైజర్ విజయ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు అయితే ఈ సమావేశముకు సిడిపిఓ మల్లేశ్వరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సెక్టార్ పరిధిలో పిల్లలు సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని కార్యకర్తలు ఉంటే ఆయాలు ఉండరు ఆయాలు ఉంటే కార్యకర్తలు ఉండరు అనే చదరంగం సెక్టార్ పరిధి నిర్వహిస్తున్నారని మార్పు ఇంకా రాలేదని పలుసార్లు తనిఖీలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇచ్చిన పని పూర్తి చేయలేక పోవడం నిర్లక్ష్యం ఇంకా మార్పు రాకపోవడం దురదృష్టకరంగా ఉందన్నారు. గ్రామాల్లో పిల్లలు సంఖ్య తగ్గడం కారణం అంగన్వాడి కేంద్రంపై నమ్మకం పోవడం వల్ల పిల్లల సంఖ్య తగ్గిపోయింది అన్నారు నమ్మకం ఏర్పాటు చేసుకుంటే ఆటోమేటిక్గా పాఠశాలకు తల్లిదండ్రు పిల్లలు పంపించేవాళ్ళు అన్నారు అయితే పిల్లలు లేని చోట సెంటర్ కూడా నడపడం కష్టమని ఉండే కొద్ది పోస్టులు కూడా తొలగించే అవకాశాలు కూడా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు చెప్పి చెప్పి విసుగు తప్ప ఫలితం లేకుండా పోయిందని ఇంకా చెప్పే పరిస్థితుల్లో లేమని జిల్లా అధికారులు దృష్టికి సమాచారం తెలియ పరుస్తావని సిడిపిఓ తెలిపారు అనంతరం నెలవారీ పౌష్టికాహార రికార్డులను పరిశీలించారు.



# తేజ డైరీలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ

తాళ్లురు మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని తేజ మిల్క్ డైరీపై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పాల పదార్థాల శాంపిల్స్ తీసుకున్నామని, వాటిని ల్యాబ్స్‌కు పంపిస్తున్నామని., ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులుతెలిపారు దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రామారావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రభాకర్ ఫుడ్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.



## పేస్ విద్యార్థికి ఉత్తమ ఎన్‌సిసి క్యాడెట్‌గా గుర్తింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు నాలుగవ సంవత్సరం చదువుతున్న 34(ఆంధ్ర) బెటాలియన్‌కి చెందిన సీనియర్ అండర్ ఆఫీసర్ శివ నారాయణ కుందురు తమ శిక్షణలో భాగంగా ప్రతిభను కనపరిచినందుకు గాను ఉత్తమ క్యాడెట్‌గా గుర్తింపు లభించింది. ఈపురస్కారాన్ని గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్. ఎం.చంద్రశేఖర్ 34(ఆంధ్ర) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మోహన్. వి చేతుల మీదుగా ఎన్‌సిసి డే సందర్భంగా గుంటూరు గ్రూప్ ప్రధాన కార్యాలయంలో అందజేశారు. అలానే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. కె.మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి సుబ్బారావు శివ నారాయణను, అలాగే కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ.పృధ్వీ కృష్ణను అభినందించారు.



## నూరు శాతం ఆపార్ పూర్తి చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అపార్ మరియు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుసమావేశము, నిర్మాణాత్మక అంచనా (ఫార్మేటివ్ అసెస్మెంట్ ) మొదలగు అంశాలపై ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ సమీక్షించారు. అపారు బాగా చేసినందుకుగాను ఎంపిపిఎస్ రామతీర్థం ఉపాధ్యాయురాలు ఎన్.వి. క్రాంతి సుధను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.చంద్రమౌళి (డిప్యూటీ డిఈవో )సోమ సుబ్బారావు డైట్ ప్రిన్సిపాల్ ఒంగోలు,,మర్రి శ్రీనివాసరావు సెక్రటరీ డిసిఇబి. నరసింహారావు ఎంఈఓ 1, శివాజీ ఎంఈఓ 2,సిఆర్‌ఎంటిలు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భైరవకోనలో మాజీ ఎమ్మెల్యే కదిరి కుటుంబసభ్యుల పూజలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో గురువారం మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు సతీమణి శ్రీదేవి రాణి మరియు కెబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి సతీమణి వసంత ప్రత్యేక పూజలుచేశారు.ఈసందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వర స్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనలతో అర్చకులు మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు కుటుంబసభ్యులను దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు ఉన్నారు.

## జాబ్ మేళాలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి విజయలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం సౌజన్య ఫంక్షన్ హాల్లో ఒంగోలు ఎంపీ మా గుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఎంపికైన వారికి మాగుంట రాఘవరెడ్డి, చందన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి నియామక పత్రాలు అందజేశారు. వీరితో పాటు మార్కాపురం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు పాల్గొన్నారు.



## టిడిపికి నరసింహారెడ్డి సేవలు మరువలేనివి: మంత్రి స్వామి

మద్రిపూడి, మేజర్‌న్యూస్: అంకె పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దివంగత పాలు గుండ్ల వెంకట నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు.గురువారంమండలంలోని అంకెపల్లిలో జరిగిన నరసింహారెడ్డి సంస్కరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి స్వామి, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి మీ కుటుంబానికి నేను అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు మంత్రి డాక్టర్ స్వామి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్తు ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, టిడిపి సీనియర్ నాయకులు చెరెడ్డి పెద్ద నరసారెడ్డి, యోగిరెడ్డి, రమణారెడ్డి, చిలకల కొండారెడ్డి, బొమ్మినేని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## సామూహిక వ్రత పూజలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో తలమానికంగా, భక్తి భావ ఖ్యాతిని ద్విగుణీకృతం చేస్తూ గత దశాబ్దకాలం పైగా బాపట్ల సత్యనారాయణ స్వామి వ్రతాలుగా ప్రసిద్ధి పొందిన ఉచిత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు ఈ సంవత్సరం గురువారం బాపట్ల టౌన్ హాలులో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.






## జాబ్‌మేళాలో వంద కంపెనీలు

**2549 మందికి నియామకపత్రాలు అందజేత**

**సుమారు 4800 మంది నిరుద్యోగులు హాజరు**

**ఉద్యోగ పత్రాలు అందజేసిన మాగుంట రాఘవరెడ్డి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. గురువారం మార్కాపురంలో నిర్వహించిన జాబ్‌మేళాలో జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి 4800 మంది హాజరయ్యారు. సుమారు వంద కంపెనీలు పాల్గొన్నాయి. 2549 మందికి వివిధ ప్రముఖ కంపెనీల నుంచి ఉద్యోగ నియామకపత్రం అందుకున్నారు. మరొక 150-200 మందికి రానున్న ఆరేడు రోజుల్లో మరికొన్ని



కంపెనీల నుంచి ఉద్యోగాలు పొందనున్నారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో జాబ్‌మేళా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అలాగే నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని మీ జీవితంలో స్థిరపడి కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.





నారావారిపల్లెలో గురువారం జరిగిన నారా రామ్మూర్తినాయుడు దశదిన కర్మలో మంత్రి నారా లోకేష్, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి అఖండ భజన, పడిపూజ

**పెద్దసంఖ్యలో విచ్చేసిన స్వాములు, భక్తులు - సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ కూడలిలో ఉన్న శ్రీసాయి ఈశ్వర అయ్యప్పస్వామి వారి దేవస్థానం నందు గురువారం సాయంత్రం స్వామి వారి అఖండ భజన, పడిపూజ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. పడి ఆలయ ఛైర్మన్ శ్రీకాళే వెంకటేశ్వర్లు చేతుల మీదగా వెలిగించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా స్వాములు, భక్తులు పాల్గొని పూజను, పడి కార్యక్రమాలను తిలకించారు. తుదపరి భిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు నెల్లూరి మణికంఠ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ సెక్రటరీ పువ్వాడ సురేష్, ట్రెజరర్ నాళం శివగోవర్ధన్, కమిటీ సభ్యులు హరికోటేశ్వరరావులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి పోలీసులు పూర్తి స్థాయిలో సహకరించారు. తెలుగు దేశం పార్టీ నగర నాయకులు కఠారి నాగేశ్వరరావు, 12వ డివిజన్ కార్పొరేటర్ అంబూరి శ్రీను, అన్నీ విధాలుగా సహకరించాలని, వారి ప్రత్యేక ధన్యవాదాలను కాకా శ్రీనుస్వామి తెలియజేశారు.





## సీఎం సమావేశమయ్యే పాఠశాలను పరిశీలించిన విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థుల ప్రగతిపై నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో విద్యాశాఖ కమిషనర్ బుధవారం బాపట్లకు చేరుకున్నారు. సీఎం పర్యటనపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కు హాజరయ్యే మున్సిపల్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళితో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి, విద్యా బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఆయా భవనాలు, తాగునీటి వసతి, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ, హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రధానంగా విద్యార్థుల ప్రగతిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. 912 మంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిసెంబర్ 7వ తేదీన హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తినింపడానికి ఉన్నత స్థాయికి ఎదిగిన ఈ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థులే ఆహ్వాన పత్రికలు సిద్ధం చేసేలా చూడాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో వసతి పొందుతూ ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి తరగతి గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమంలో వేదికను సిద్ధం చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు, విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో సమగ్రంగా చర్చ జరిగేలా ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి వారిని ఘనంగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలోని విద్యా ర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాతు మైదానంలో సిద్ధం చేసిన హెలిప్యాడ్, పాఠశాలకు చేరుకునే మార్గంపై చర్చించారు. తదుపరి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంట సమగ్ర శిక్ష అభియాన్ ఎస్‌పిడి శ్రీనివాసరావు, విద్యాశాఖ ఆర్‌జెడి, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిబాపూల్ వర్ధంతి వేడుకలు జరుగుమల్లిలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో చేపట్టారు తొలుత జ్యోతి బాపుల్ చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు పూలే దంపతులు సమాజాన్ని చేసిన సేవలు చిరస్మ నియమన్నారు పూలే అంబేద్కర్ కలలు కన్నా సమాజం గురించి వివరించడం జరిగిందన్నారు ఈ వర్ధంతి వేడుకలకు జరుగు మల్లీ వైసీపీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు కొమ్మలపాటి మధుసూదన్ పిన్నిక కొమరస్ శేషారెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల నుండి ఉపాధి పాట: జి సి డి ఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యతో ప్రారంభమై కళాశాల విద్య ముగిసే సమయానికి విద్యార్థులు వారి కాల మీద వారు నిలబడే విధంగా ప్రభుత్వం పలు విప్లవాత్మక, వినూత్న కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందని, ముఖ్యంగా విద్యార్థులు కళాశాల విద్యను ముగించుకొని బయటకు వెళ్లేటప్పటికీ వారి కాళ్ళపై వారు స్వతగా నిల బడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చు కునేలా పాఠశాల స్థాయిలోనే వృత్తి విద్య బోధన చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి(లెవెల్ 2) విద్యార్థులకు సమగ్ర శిక్ష తరపున ఆటోమేటిక్ ట్రేడ్ విభాగం ఉద్యోగి యర్రసాని సాయిబా బు, యుగ శక్తి కంపెనీ ఆధ్వర్యంలో ఏపీఎస్‌ఆర్టీసీ బాపట్ల బస్ గ్యారేజ్ నందు ఒకేషనల్ కోర్స్ నిర్వహిం చారు. డిపో మేనేజర్ బి శ్రీమన్నారాయణ, జి సి డి ఓ ఎం చారులత, బాపట్ల జిల్లా కోఆర్డినేటర్ వి.సత్యనారా యణ, ట్రైనర్ వై సాయి బాబు విద్యార్థులని ఉద్దేశించి కోర్సు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులందరూ ఆసక్తిగా అక్కడ అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.

## మంత్రి ఆదేశాలతో ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్ వద్ద చిల్లచెట్లు తొలగింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామం లో ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం) స్కీమ్ వద్ద చిల్ల చెట్లను గురువారం తెదేపా నేతలు ప్రొక్లయిన్ తో తొలగించారు. అలాగే ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా దారి వెంబడి చెట్లను కూడా తొలగించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో చిల్లచెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని నియోజక వర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్ కరిముల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అశోక్, మౌలాలి, ఆదినారాయణ, అబ్దుల్లా, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులన ఆశయ సాధనకు కృషి



కర్లపాలెం, మేజర్ న్యూస్: మహ నీయులను స్మరిద్దాం వారి ఆశయ సాధనకు కృషి చేద్దాం అని కర్లపాలెం ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యా యులు ఇనకొల్లు పోలీసు రావుఉన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఆశయానికి కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏం ఇందుమతి, డి ఎల్ ప్రసన్నలక్ష్మి. విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా జగతి జ్యోతి జ్యోతి రావు పూలే 134 వ వర్ధంతి సభ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళా జగతి అభ్యున్నతి కోసం ప్రత్యేకించి మహిళా విద్య కోసం కృషి చేసిన వారిలో జ్యోతిరావు పూలే ప్రముఖులని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సభకు రావూరి నరసింహవర్మ అధ్యక్షత వహించారు. జ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం భారతదేశంలో తొలి పాఠశాలను నిర్మించిన తొలి మహిళా విద్యాప్రదాత అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కేవలం నిమ్నజాతి మహిళల విద్యా వ్యాప్తి కోసమే గాక అగ్రకుల మహిళల విద్యాభివృద్ధి కోసం కూడా ఉద్యమించారన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి,



పువ్వాడ వెంకటేశ్వర్లు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే: వరికూటి అశోక్ బాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహిళలు వంట ఇంటికే పరిమితం కాదని మహిళాభ్యున్నతి కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అన్నారు.గురువారం జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు మండలం లోని ఓలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలలో అశోక్ బాబు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మోర్ల శ్రీనివాస



రావు,ఉన్నవ చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ మేరుగ రంగారా వు,డి.నాగమల్లేశ్వర రావు, జంగం వాసు జల్లి జోషికాంత్ తది తర నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి గిద్దలూరు ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో .....

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వారు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి



చెందాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జిల్లా ఓబీసీ మర్చ ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబీసీ అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, గరీబ్ అన్న కళ్యాణ యోజన ఇంచార్జి గిద్దలూరు కమలపాటి చంద్రమోహన్, కిసాన్ మోర్చా సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్ పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లాకూడా పాల్గొన్నారు.

## బీసీ నాయకులు బండి శ్రీనివాస్, అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో .....

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘము యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని బోధనబోయిన అరుణ్ యాదవ్ మాట్లాడారు. గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ 1873 లో ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి పూలే గారు తన భార్య సావిత్రిబాయి ఫులే గారిని చదివించి భారతదేశంలో మహిళా



విద్యకు పునాది వేసిన ఆదర్శవాది అని బండి శ్రీనివాస్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరిం చుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు సుండి రమణ ,శబోలు కాశన్న, పులిచారల రమణ యాదవ్, కలసపటి బలరామయ్య, దాసరి బాలయ్య, కడియాల లక్ష్మీ నారాయణ,జంగిటి శివ, వెంకటస్వామి ,అబ్బయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు

## రోటరీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి

అద్దంకి మేజర్ న్యూస్ రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 134 వ వర్ధంతి కార్యక్రమం గురువారం రోటరీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి రోటరీ సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు,



ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, షేక్ మహమ్మద్ రఫీ, అళహరి హరిప్రసాద్, చిన్ని మురళీ కృష్ణ, రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి: బాపట్ల రవికుమార్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బీసీల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జ్యోతిరావు పూలే ప్రకటించిన విషయాన్ని నేటి అధికారులు, పాలకులు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని చీలు రోడ్ లోని ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారం



రవికుమార్, సీనియర్ నేత మోహన్ గౌడ్, యువజన ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు, కృష్ణ చైతన్య బీసీ వసతి గృహం వార్డెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత పరిమాణంలో ఎరువులు ఉండాలి



తాళ్ళురు, మేజర్‌న్యూస్: ఎరువులు ప్యాకింగ్ పైన ఎంత పరిమాణం ఉందా, తూకం వేసిన తరువాత అంత పరిమా ణంలో ఉండాలి, తేడాలు ఉంటే రైతు లు నిస్సంకోచంగా క్వాలిటీ కంట్రోల్ ఆఫీ సర్ - మండల వ్యవసాయ్యధికారి వారికి తెలియజే యాలి అని. బి ప్రసా దరావు తెలిపారు .ఎరువుల దుకాశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వివిద రకాల ఎరువుల బస్తాలు నిర్దేశిత పరి మాణంలోఉన్నాయో, లే వో చెక్ చేయడం జరిగిందని, రైతులు కూడా ప్రతి విషయం తెలుసుకోవాలని ఏ ఓ తెలిపారు.తదుపరి కోరమండల్ ఇంటర్నే షనల్ లిమిటెజువారి 20:20:0:13 మరియు 28:28:0 ఎరువుల శాంపిళ్ళను రీజనల్ కోడింగ్ సెంటర్ తాడేపల్లి గూడెంనకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మెగా పెరెంట్స్ టీచర్స్ విజయవంతం చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల విద్యావనరుల కేంద్రంలో డిసెంబర్ 7 న ఆయా హైస్కూల్ లలో జరిగే మెగా పెరెంట్స్ టీచర్స్ సమావేశం పై సమావేశం నిర్వహించారు.అందరిని కో ఆర్డినెట్ చేసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ -1 మనోరం జని, ఎం ఈ ఓ -2 ఎన్ విజయశ్రీ ఎం ఐ సి కో ఆర్డినేటర్ ,సి ఆర్ పి కట్టా లక్ష్మీ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



తాళ్ళురు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం లో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తో పాటు తహసిల్దార్ సంజీవరావు ఆకస్మిక తనిఖీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన మధ్యాహ్న భోజనం పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం గురించి వివరిస్తూ గుడ్లు సరిగా ఉడకడం లేదని, ఒక్కొక్కసారి ముద్దగా ఉండే అన్నాన్ని పెడుతున్నారని ఆర్డీవోతో వివరించారు. ఈ సందర్భంగా భోజనం నిర్వాహలతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .

## అన్న క్యాంటీన్‌కు 25 వేల రూపాయల విరాళం



రేపల్లే, మేజర్‌న్యూస్: ఇటీవల ఆకస్మికంగా మరణించిన ఎల్ వి ఎస్ వి ప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి తెలుగు మహిళ ప్రతినిధి మోర్ల అరుణకుమారి అన్న క్యాంటిన్ కు 25 వేల రూపాయలు విరాళం చెక్కును రేపల్లె మున్సిపల్ కమిషనర్ కి సాంబశివరావుకు గురువారం అందజేశారు. అన్న క్యాంటిన్లో శనివారం రోజు స్వర్గీయ ప్రసాద్ జ్ఞాపకార్థం క్యాంటిన్ కి వచ్చిన వారందరికీ ఉచితంగా భోజనం ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ కుమారిని అభినందించారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: బడుగులు పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన మహాత్మా జ్యోతి భా పూలే 134వ వర్ధంతి వేడుకలు గురువారం బిసి సంఘం నాయకులు తుంబేటి వెంకట కాశయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కరెంట్ ఆఫీస్ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి బిసి లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఏపీ రజక సంఘం నాయకులు పోలిశెట్టి తిరుపతయ్య, పగడాల ప్రసాద్, పోలిశెట్టి కొండయ్య, బిసి ఉద్యోగ సంఘం నాయకులు పి. వెంకటేశ్వర్లు, సురభి వెంకటేశ్వర్లు, మల్లి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండు ఆవరణ హద్దులు ఏర్పాటు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణను గురువారం కనిగిరి ఆర్టీసీ డిపోమేనేజర్ యం.డి.నయానాబేగం పరిశీలించారు. ఈసందర్భంగా బస్టాండు ఆవరణ పరిధిలో హద్దులను గుర్తించి చుట్టూ ఫెన్సింగ్ రాళ్లు ఏర్పాటుచేసి ముళ్లతీగ వేయించారు. ఈసందర్భంగా బస్టాండు ఆవరణను పరిశీలించి మరుగుదొడ్లు ప్లాటుఫారం కుర్చీలు ఇతర వసతులను పరిశీలించి నీటివసతి శుభ్రత గురించి అడిగి తెలుసుకుని ప్రయాణికులకు ఆర్టీసీవారు అందిస్తున్న సేవలను తెలియజేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈసందర్భంగా కార్తీకమాసం సందర్భంగా తీర్థయాత్రలకు ఆర్టీసీవారు చేస్తున్న దర్శనయాత్ర గురించి ప్రజలకు తెలపాలని బస్టాండు ఆవరణ ఆక్రమణలు కాకుండా చూడాలని సిబ్బందికి డిపోమేనేజర్ సూచించారు. ఈకార్యక్రమంలో డిపోమేనేజర్ నయానాబేగం వెంట ఆర్టీసీ సిబ్బంది మహేష్, నారాయణ ఉన్నారు.

## బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయుట నిషేధించినట్లు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ డి వెంకట దాస్ తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు కలిసి బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగర పంచాయతీగా నిర్మానించినట్లు ఆయన తెలిపారు. అలాకాకుండా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేసిన వారికి 50 రూపాయలు, మూత్ర విసర్జన చేసిన వారికి 30 రూపాయలు, జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# సిమెంట్ రహదారులను పరిశీలించిన అధికారులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ఇటీవల శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన అంతర్గత సిమెంట్ రహదారి నిర్మాణ పనులను క్యూరింగ్ ను గురువారం మండల ప్రత్యేక అధికారి,డియల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి,ఎంపిడిఓ యం.రంగ సుబ్బరాయుడు పరిశీలించారు.ఈసందర్భంగా స్థానిక మండల కార్యాలయాలకు వెళ్లే సిమెంట్ రహదారి క్యూరింగ్, రహమత్ నగర్ కాలనీలో చేపడుతున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ గుత్తేదారులతో అధికారులు మాట్లాడుతూ సిమెంట్ రహదారి పనులు నాణ్యతాయుతంగా త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలను మట్టిరహిత రహదారులుగా పూర్తిస్థాయిలో మార్చాలని ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సిఎస్ పురం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి మూడుకోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నాణ్యతాయుతంగా అంతర్గత సిమెంట్ రహదారులు నిర్మించాలని గుత్తేదారులకు సూచించారు.ఈకార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి,ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు,పంచాయతీరాజ్,మండల పరిషత్అధికారులు,గుత్తేదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్టను దిగజారుస్తున్న మోడీ ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అవినీతిలో మునిగి తేలుతున్న అదాని లాంటి బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ మోడీ ప్రభుత్వం దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు విమర్శించారు. గురువారం వేమూరు లో విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో అదాని వ్యాపారాలు అంతకంతకు విస్తరించాయన్నారు.వీటన్నిటి వెనుక అదాని అవినీతి మోడీ ప్రభుత్వం కుట్రలు దాగి ఉన్నాయన్నారు.భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అదాని వ్యాపారాలు మోడీ అండదండలతో వర్ధిల్లుతున్నాయని పేర్కొన్నారు. అదాని వ్యాపారాలకు అనుకూలించని రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం బెదిరింపులు,కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అదానికి అండగా నిలిచే విధంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వలను మారుస్తున్నదని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల విషయంలో గత ప్రభుత్వ పెద్దలకు అదాని ఇచ్చినటువంటి లంచాల గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటున్నారని విమర్శించారు.అదానీ విషయంలో ఇప్పటికే అనేకసార్లు ప్రపంచ స్థాయిలో భారత దేశ ప్రతిష్ట దిగజారిందని వీటన్నిటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అండదండలే నిదర్శనమన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరచి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆదానీ పట్ల కఠినంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో విద్యుత్తు ఒప్పందంలో జరిగిన అవినీతి వ్యవహారంలో,అదాని,గత ప్రభుత్వ పెద్దలపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని తాడికొండ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

# తనయుడి దాడితో తండ్రి దుర్మరణం

అద్దంకి, మేజర్‌న్యూస్: తనయుడి చేతిలో తండ్రి దుర్మరణం చెందిన సంఘటన అద్దంకి పట్టణం భాగ్యనగర్ లో చోటు చేసుకుంది. అద్దంకిలో నివాసముంటున్న ముప్పరాజు వెంకటేశ్వర్లు(60) దుర్మరణం చెందాడు. సీఐ పి.కృష్ణయ్య అందించిన సమాచారం మేరకు జె.పంగులూరు మండలం కళ్యాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం మూడు దశాబ్దాల క్రితం అద్దంకి పట్టణం లోని భాగ్య నగర్లో నివాసముంటున్నారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వెంకటేశ్వర్లు లారీ చోదకుడిగా పనిచేస్తు న్నాడు. భార్య, తల్లి, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. భార్య 20 సంవత్సరాల క్రితం కన్నుమూయగా,రెండేళ్ల క్రితం తల్లి మృతి చెందింది. నాటి నుంచి కుమారుడితో కలిసి జీవనం సాగిస్తున్నారు. మద్యానికి బానిసైన కుమారుడు సుబ్బారావుతో తండ్రికి తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈనేపథ్యంలో బుధవారం రాత్రి కూడా తండి, కొడుకులు గొడవ పడ్డారు. మద్యం మత్తులో ఉన్న కుమారుడు... తండ్రిపై చేసిన దాడిలో చెవి, ముక్కు నుంచి రక్తస్రావం కావటంతో దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శవపం చనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలాన్ని చీరాల డీఎస్పీ ఎండి. మొయిన్ పరిశీలించారు. మృతుని బంధువు చెంచురామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

# పంట కోత అనంతరం పంటలు సాగు చేసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన పంటల కోత అనంతరం మరల పంటలు సాగు చేసుకుంటే భూతాపం తగ్గుతుందని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో పంట కోత అనంతరం నిర్వహణ మరియు పంట విలువ జోడింపు పై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ మాట్లాడుతూ వివిధ పంటలలో సకాలంలో పంటలు చేపట్టకపోవడంతో సుదీర్ఘ బెట్ట పరిస్థితులు ఏర్పడతాయి. సకాలంలో నీరు పెట్టకపోవడంతో 20 నుండి 30% పంట దిగుబడి తగ్గుతుందని, అదేవిధంగా పంట కోత అనంతరం సరైన చర్యలు చేపట్టకపోవడం వలన 10 నుండి 15% ఉత్పత్తి నష్టం జరుగుతుందని రైతులకు సూచించారు. పంట కోతనంతరం ధాన్యాన్ని బాగా ఎండలో ఆరబెట్టి 11-12 శాతం ఉండేలా చూసుకోవాలి. ధాన్యాన్ని నిల్వ చేసేటప్పుడు వృక్ష సంబంధిత పదార్థాలైన వేపాకు, వేప పిండి పొడి కలిపి నిల్వ చేసుకోవడం వలన ఆరు నెలలు ధాన్యం నిల్వ ఉంటుంది. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె గిరిబాబు, డి బి ఆర్ సి కోఆర్డినేటర్ డేవిడ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యా అభివృద్ధి కి పనిచేసిన పూలే



దర్శి మేజర్ న్యూస్ దర్శి నగర పంచాయతీ గుజ్జుల సరళాదేవి భవన్ లో గురువారము అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి మాదపాకుల రమేష్ బాబు మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎండగట్టి, సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, కాటూరి విజేష్, దాసరి కార్తీక్, కాటూరి శ్యామ్, రేపూడి సురేష్ కల్లూరి పెద్ద అంజనేయులు మాదిగ ఎంప్లాయిస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు టీ ఆల్ఫ్రెడ్,ఎలమందతదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ మ్యారేజ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ధోనేపూడి సెక్టార్ అంగన్వాడి సెక్టార్ ఆధ్వర్యంలో కొల్లూరు మండల పరిధిలోని పోతార్లంక గ్రామంలో గురువారం చైల్డ్ మ్యారేజ్ అవగాహన పోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి డి పి ఓ,విజయరాణి మాట్లాడుతూ 18 లోపు పిల్లలకు బాల్య వివాహం చేయటం చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలను చేయకుండా నిషేధించాలన్నారు.

## నాణ్యత ప్రమానాలతో సైడ్ కాలువల పనులు



కొండెపి, మేజర్‌న్యూస్:నాణ్యత ప్రమాణాలతో సైడ్ కాలువల పనులు చేయాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు గురువారం నాడు మండలంలోని ముప్పవరం గ్రామంలో నిర్మిస్తున్న సైడ్ కాల్వల పనితీరును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ కాలువల పనులు వేగవంతం చేయాలన్నారు చేసేటువంటి పనులలో నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఉండాలని ఆయన సూచించారు కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బత్తుల నారాయణస్వామి ఇతరులు ఉన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: జిల్లా చీరాల గడియార స్తంభం సెంటర్లో పాస్టర్స్ అసోసియేషన్, ఇవాంజిలిస్ట్ ఆధ్వర్యంలో ఐక్య కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య యాదవ్ పాల్గొన్నారు.క్యాండిల్ సర్వీసులో పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరీమణులకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ భారతదేశం చాలా గొప్పదని,ప్రపంచం లోనే అత్యుత్తమైన గ్రంథం బైబుల్ అని, ప్రేమ కరుణ దయ కలిగి సాటి మనిషిని గౌరవించడమే బైబిల్ యొక్క సారాంశం అని,సీఎం చంద్రబాబు కుల మతాలకు అతీతంగా పరిపాలన సాగిస్తున్నారని, కార్యక్రమంలో దైవ సేవకులు మోపర్తి జాన్, డి. గుమ్మడి ఏసు రత్నం లూథ రశాస్త్రి, పి. రత్నరాజు, ఎన్. ఏసుదాసు, పాలడుగు వసంతరావు, ప్రభాకర్ రావు, జయకు మార్, అలెక్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు డేటా నాగేశ్వర రావు, జి.రాంబాబు, కెల్విన్, రమేష్, ఆరోగ్యం హాజరయ్యా రు. చీరాలపరిసర ప్రాంతాలలోని క్రైస్తవ సోదరీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి






కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 134 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. భారత దేశంలో మహిళా విద్యకు కృషిచేసి సమాజంలో అసమానతలపై, అంటరానితనంపై, అస్పృశ్యత, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా సాధికారత కోసం పోరాటం చేసి సామాజిక సమానత్వానికి పునాది వేసిన సామాజికతత్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘ సేవకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, మహర్షి శ్రీను, షేక్ రూబీ, కూనం నరేంద్ర, చుండూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, షేక్ సలాం, మోదడుగు వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి వెంకటేశ్వర్లు నాదెండ్ల మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో ...**

నవ నాగరిక భారత సమాజంలో తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే 137వ వర్ధంతి కార్యక్రమం ఘనంగానిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పి.మాల కొండయ్య, సిపిఐ కార్యదర్శి బి.సురేష్‌బాబు, సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ సామాజిక విప్లవాన్ని సాధిస్తామని సిపిఐ నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనంద మోహన్, సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, ఉప్పుటూరి మాధవరావు, నీలి శెట్టి నరసయ్య, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా కార్యాలయంలో ...**

సామాజిక న్యాయ ఉద్యమ ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సభ కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ బలిజ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బీసీ నాయకులు పాశం కొండయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా హాజరైన బీసీ ఉద్యమ నాయకులు, ఉపాసక గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే జీవితమంతా బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రేణమాల అయన్న,సచివాలయ కన్వీనర్ షేక్ రహీం,సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్, వైఎస్సార్సీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, బిల్లా రమణయ్య, తలపనేని గోపి, గొరైపాటి శ్రీనివాసులు, ఉచ్చులూరి రవీంద్ర, సూరపోగు సహజానందం, తలారి ప్రసన్న కుమారి, షేక్ కరీమునిసా, దేవరకొండ ఆదిలక్ష్మి, కూరపాటి వెంకట్రామిరెడ్డి, నక్కా విజయ్ కుమార్, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, ఆలూరి సుందర్రావు, వాకా శ్రీనివాసరెడ్డి, జంగిలి ఇశ్రాయేలు, చనమాల కోటేశ్వరరావు,ద్రోణాదుల మణి బాబు, కరేటి సుబ్బారావు, షేక్ బికారి, పెద్దకత్తుల బ్రహ్మయ్య, షేక్ అబ్దుల్ కలాం, భోగిశెట్టి. ధత్త్రాత్రేయ, మస్తాన్, మతకాని లక్ష్మీనారాయణ, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల కర్మాగారం చందలూరు

దర్శి మేజర్ న్యూస్: రాష్ట్ర, జాతీయ, అంత్రజాతీయ స్థాయిలో క్రీడాకారులు ను చందలూరు పాఠశాలలో ఉపాధ్యాయులు తయారుచేస్తున్నారు. గ్రామం తోపాటు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో చందలూరు జిల్లా పరిషత్ పాఠశాల మారు మోగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తీసుకు వస్తున్నారు. చదువు తోపాటు, క్రీడాలలో తమకు సాటి లేరు మరెవ్వరు అని విద్యార్థులు నిరూపిస్తున్నారు. జడ్పీహెచ్ఎస్ చందలూరు, పాఠశాల నుండి ఇప్పటి వరకిఈ సంవత్సరాము లో మొత్తం 18 మంది క్రీడాకారులు ను తయారు చేసింది. అందులో రాష్ట్రస్థాయికి, ఐదుగురు, నేషనల్ సాయి కి, ఎంపిక అయినారు, నేషనల్‌కి ఎంపికైన వారు,ఇత్తడి ఆనంద్ జయకుమార్, ఎస్ పవన్ కుమార్, వై బ్రిట్లీ, వై దయాసాగర్, ఎం రాకేష్, బాలికలలో గత సంవత్సరము నేషనల్ కి ఎంపికైన, కె నందిని, జై శైలజ, ఉన్నారు, ఈ పాఠశాలలో, 2017 నుండి ఇప్పటివరకు 19 మంది జాతీయ స్థాయికి, 48 మంది రాష్ట్రస్థాయికి, ఎంపిక అయినారు, అథ్లెటిక్స్, షటిల్, యోగా, క్రికెట్, నందు ఎంపిక అయి ఉన్నారు, చందలూరు పాఠశాల క్రీడాకారులు క్రీడాల లో పాల్గొని విజేతలుగా నిలిచి గ్రామం తో పాటు జిల్లా, రాష్ట్ర నికి మంచి పేరు తెస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. హై స్కూల్ హెచ్. యం. గాని పీడీ అంజిరెడ్డి విద్యార్థులు కు అవసరం క్రీడా పరికరాలు తమ సొంత డబ్బులు తో కొని ఇస్తున్నారు. అంతే కాకుండా క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చులు కూడా వీరే బరిస్తున్నారు. హెచ్ యం, పీడీ ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. చందలూరు పాఠశాల క్రీడాకారులును తయారు చేసే కర్మాగారం అని పలువురు అంటున్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్ని ప్రైవేటు ఎరువులు, షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కె. కన్నయ్య కందుకూరు పట్టణం లోని ప్రైవేట్ ఎరువుల షాపులను తనిఖీ చేసి అధీకృత ఎరువుల తయారీ నుండి లైసెన్సు నందు పొందుపరచని ఫారం ఓ ఎరువులను మరియు ఈ పాస్ మిషన్ లోని నిల్వలు ,రిజిష్టర్ లోని నిల్వలు సరిగా లేకపోవడం వలన 1985 ఎరువుల చట్టం మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారికి సూచించారు.వారి వెంట నెల్లూరు మండల వ్యవసాయాధికారి నాగమోహన్, కావలి మండల వ్యవసాయాధికారి లలిత వున్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాల వివిధ విభాగాలలో వర్క్‌షాప్ ప్రారంభం





మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్సి మరియు ఏఐ & ఎంఎల్ విభాగాల రెండు రోజుల హైబ్రిడ్ క్లౌడ్స్ అండ్ డివాప్స్ వర్కషాప్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తానయ్యలు ప్రారంభించారు. కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ పి పి సాధు నాయక్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ పర్సన్స్‌గా సాఫ్టులైన్స్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు అయిన కందుల వెంకటరెడ్డి ఎల్టిఐ మైండ్రీ డివొప్స్ అప్లికేషన్స్ డెవలప్మెంట్ టీం లీడ్, జి.రాఘవేంద్ర క్వవింట్ సాఫ్ట్వేర్ దేవిప్స్ మేనేజర్, నాగార్జున సీఐటీసీఓ సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, కే.శివరంగారెడ్డి ,డెలోయిట్టే సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, వెంకట్ క్లౌడ్ ఆర్కిటెక్ట్, ఎనేబుల్డ్ టెక్నాలజీస్‌లు విధ్యార్థులకు క్లౌడ్ టెక్నాలజీస్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ దేవొప్స్ అండ్ రిలేటెడ్ టూల్స్‌పై హాండ్స్ ఆన్‌సెషన్స్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాధునాయక్ తెలిపారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అత్యంత కీలకమైన ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడానికి ఉపయోగ పడే ఇటువంటి కార్యశాల ఏర్పాటు మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహదారు డాక్టర్ అదిమూలపు సురేష్, కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ పిపి సాధు నాయక్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలేను ఆదర్శంగా తీసుకోవాలి: చదలవాడ



కనిగిరి మేజర్‌న్యూస్: కనిగిరి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర పూలే విగ్రహానికి 134వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య పాల్గొని మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి మనిషి చదవాలని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో భార్యని కూడా చదివించి మహిళలు కూడా సమానంగా ఉండాలని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు పూలే అన్నారు ఆయన గురించి ఈరోజు స్మరించుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలోఅఖిలభారత మాల సంఘాల జేఏసీకో కన్వీనర్ ప్రముఖ లాయర్ యరజాల బాల నారాయణ కనిగిరి మాలల ఐక్యవేదిక కార్యదర్శి కలకూరి శాంతరాజు, బి టి ఏ నాయకులు వెంకయ్య, బీసీ ఐక్యవేదిక నాయకులు పల్లా మాలకొండ రావు, విశ్రాంత ఉపాధ్యాయుడు అంబేద్కర్ వాది కోటపాటి శేషయ్య దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ కనిగిరి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల కార్యదర్శి కోటపాటి రమణ బొగ్గరపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కార్తీక వనభోజన మహోత్సవం విజయవంతం చేయండి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: జిల్లా యాదవ కార్తీక వన భోజన మహోత్సవం డిసెంబర్ 1న కొత్తపట్నం నల్లూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా యాదవ సంఘం నాయకులు రాచగొర్ల వెంకట్రావు కోరారు. గురువారం మండలంలోని గొట్లగట్టు గ్రామంలో నాయకులతో కలిసి కార్తీక వన భోజన మహోత్సవ సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సమావేశంలో మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతము చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చల్లా లక్ష్మీనారాయణ, గొల్ల వెంకటేశ్వర్లు, మండల యాదవ సంఘం నాయకులు మోరబోయిన బాబురావు, కందెర నాసరయ్య, ఈర్ల బాల వెంకటేశ్వర్లు, కనకం నరసింహారావు, మోరబోయిన ప్రసాద్, వేల్పుల తిరుపతయ్య,పాల్ల నరసింహారావు, చవలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు : తాహసిల్దార్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రతి రేషన్ డీలర్ షాపు నందు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రమాణాలను తప్పక పాటించాలని తాహసిల్దార్ యం. సుజన్కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మండల పరిధిలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ డీలర్లు, పంపిణీ వాహనదారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. అధికారుల స్పందించి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ వంశీ కుమార్, తాహ సిల్దార్ కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

